క్లుప్తంగా

పల్ల వెంకన్న హార్టీపామ్ సందర్శన



పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్ సెల్వానికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పల్ల వెంకన్న నర్సరీ యజమానులు

కడియం: కడియపులంక జాతీయ రహదారి ఆనుకుని ఉన్న పల్ల వెంకన్న హార్టీఫామ్‌ను పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్ యంబలం సెల్వం మంగళవారం సందర్శించారు. నర్సరీ అధినేత, ఇండియన్ నర్సరీ మెన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యంతో పాటుపల్ల వెంకన్న నర్సరీ యజమానులు పల్ల సత్యనారాయణమూర్తి, పల్ల గణపతి, వెంకటేష్, వినయ్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పుదుచ్చేరి అసెంబ్లీని ఆహ్లాదంగా తీర్చిదిద్దుతున్నామని, పచ్చదనానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. హార్టీపామ్‌లో మొక్కలను చూసి, నిర్వాహకులను అభినందించారు.

రేపు మండల సమావేశం

కడియం: స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్యప్రసాద్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.రత్నకుమారి తెలిపారు. మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే

కంబాలచెరువు: కుష్ఠు వ్యాధి నిర్మూలనలో భాగంగా ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటా సర్వే నిర్వహించాలని, అనుమానిత లక్షణాలున్న వారిని గుర్తించి వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. ఆవ వాంబే కాలనీలోని యూపీహెచ్‌సీలో వైద్య సిబ్బందికి, ఆశ, నోడల్ పర్సన్లకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెన్‌పై డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎయిడ్స్ లెప్రసీ కంట్రోలింగ్ అధికారి డాక్టర్ ఎస్.వసుంధర మంగళవారం శిక్షణ ఇచ్చారు. డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బుధవారం నుంచి వచ్చే ఏడాది జనవరి 12వ తేదీ వరకూ ఇంటింటి సర్వే జరుగుతుందన్నారు. డాక్టర్ ఎస్.వసుంధర మాట్లాడుతూ గతంలో జరిగిన రెండు ఎల్‌సీడీసీలను వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది విజయవంతంగా నిర్వహించారన్నారు. అలాగే మూడో విడత ఎల్‌సీడీసీ సర్వేను జయప్రదం చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలకు, యూపీహెచ్‌సీల సర్వే మెటీరియల్ పంపిణీ చేశామన్నారు.

పేదల పక్షాన నిరంతర పోరాటం



మాట్లాడుతున్న అక్కినేని వనజ

ప్రకాశం నగర్: పేద, బడుగు, బలహీన వర్గాల కోసం 98 ఏళ్లుగా కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తోందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కార్యదర్శి తాటిపాక మధు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వనజ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందన్నారు. అనేక కుట్రలు, నిర్బంధాలు, నిషేధాలను ఎదుర్కొని స్వాతంత్ర్య సంగ్రామంలో అగ్రభాగాన నిలిచిందన్నారు. కేంద్రంలో రెండోసారి అధికారంలోకి ఉన్న వచ్చిన మోదీ ప్రభుత్వం.. ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి, నిరంకుశ చర్యలను ముమ్మరం చేసిందన్నారు. యువత మేల్కొని మోదీని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం అనే అంశంపై చర్చాగోష్ఠి జరిగింది. సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి.కొండలరావు, నగర సహాయ కార్యదర్శి సప్ప రమణ పాల్గొన్నారు.

80 శాతం రాయితీపై వరి విత్తనాలు

రాజమహేంద్రవరం రూరల్: మిచాంగ్ తుపాన్ వల్ల నష్టపోయిన రైతులకు 80 శాతం రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు రాజమహేంద్రవరం సహాయ వ్యవసాయ సంచాలకులు డి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇటీవల కురిసిన అధిక వర్షాలకు తొర్రేడులో వరి ఆకుమళ్లు, నారుమళ్లు దెబ్బతినటంతో వ్యవసాయశాఖ తక్షణమే స్పందించి ఆర్‌ఎస్‌ఆర్ 15048 వరి విత్తనాలను మంగళవారం తొర్రేడు రైతు భరోసా కేంద్రంలో సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. ప్రస్తుతం ఆర్‌ఎస్‌ఆర్ 15048 వరిరకం 25 కిలోల వరి బస్తా రూ.1075, కాగా 80 శాతం రాయితీపై రూ.215 అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతులు జనవరి 10 లోపల మళ్లీ ఊడ్చితే 120 రోజుల్లో కోతకు వస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి భీమరాజు, ఏఈవోలు పీటర్, వేణుమాధవ్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొత్తపల్లి కేశవ రామారావు, సొసైటీ అధ్యక్షుడు చిట్టూరి వెంకటరావు, వీఏఏలు ఎన్‌డీ శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

క్రీడా సంబరం.. ఆడేద్దాం అందరం

- ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభం
- ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు



హుకుంపేటలో క్రీడాకారులకు బ్యాట్‌లు అందజేస్తున్న చందన నాగేశ్వర్, చిత్రంలో అధికారులు

రాజమహేంద్రవరం రూరల్: గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. మండల స్థాయిలో క్రీడాపోటీలను హుకుంపేటలో మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగుర వేసి, అనంతరం క్రీడాకారులకు కిట్లు అందజేశారు. నాగేశ్వర్ మాట్లాడుతూ మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎంపీడీవో డి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి, టూరిజం డెవలప్‌మెంట్ అధికారి స్వామి నాయుడు, మండల ప్రత్యేకాధికారి, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారిత అధికారి కేఎన్ జ్యోతి, తహసీల్దార్ పైడి చిన్నారావు, ఎంఈవోలు తులసీదాస్, చందు కుమార్, పంచాయతీ కార్యదర్శి గుంట్రు వెంకటరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను, జిల్లా దివ్యాంగుల సెల్ అధ్యక్షుడు ముత్యాల పోసికుమార్, జిల్లా కార్యదర్శి తాటికొండ విష్ణుమూర్తి, హుకుంపేట గ్రామ సచివాలయ కన్వీనర్లు నాగు పాల్గొన్నారు.

- బొమ్మూరు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో బొమ్మూరు, రాజవోలు గ్రామ సచివాలయాలకు సంబంధించిన పోటీలను చందన నాగేశ్వర్ ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెయ్యల రాజేష్, మాజీ ఎంపీటీసీ నక్కా శ్యాంబాబు, యెనుముల త్యాగరాజు, సద్గుణ రామారెడ్డి, ఎలుగొండ లక్ష్మి, సోమన శ్రీనివాస్, మత్సేటి శివ, నాగులపల్లి ఆశ, కేవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



కడియంలో పోటీలను ప్రారంభిస్తున్న భీమిరెడ్డి నాగేంద్ర, చిత్రంలో గిరిజాల బాబు, స్టాలిన్



మున్సిపల్ కాలనీ మైదానంలో క్రీడలను ప్రారంభిస్తున్న టీకే విశ్వేశ్వరరెడ్డి

క్రీడాకారులకు వరం

కడియం: ఔత్సాహిక క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ఒక వరమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్ అన్నారు. మంగళవారం జేగురుపాడులో ఆడుదాం ఆంధ్రా క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో ఒత్తిడి దూరమవుతుందన్నారు. క్రీడాకారులకు టీషర్టులను స్థానిక శ్రీరామదాస్ పేపర్ మిల్లు స్పాన్సర్‌చేసిందన్నారు. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.శిరీష పాల్గొన్నారు

కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ కె.రత్నకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ జరిగే ఈ క్రీడల్లో ఉత్సాహంగా యువకులు పాల్గొనాలని కోరారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు నిర్వహిస్తోందన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వై.సతీష్‌చంద్ర స్టాలిన్, తహసీల్దార్ సుజాత, మండల విద్యాశాఖాధికారులు లజపతిరాయ్, నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం గొల్లపల్లి సత్యనారాయణ క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, కనకవల్లి, లక్ష్మి పాల్గొన్నారు.

యువతకు ప్రోత్సాహం

ధవళేశ్వరం: యువతను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని చేపట్టిందని వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్, రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. మంగళవారం ధవళేశ్వరం బాలుర హైస్కూల్ మైదానంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు. ధవళేశ్వరం బాలికోన్నత పాఠశాలలో కబడ్డీ, ఖోఖో పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ధవళేశ్వరం వైఎస్సార్ సీపీ కన్వీనర్లు తలారి వరప్రసాద్, సాధనాల చంద్రశేఖర్ (శివ), గోలి దేవకుమార్, డాక్టర్ చొల్లంగి సత్యగిరి, దేవులపల్లి సరితారాణి, షట్టర్ బాషా, కల్యాణిరెడ్డి, పట్టపగలు వెంకటలక్ష్మి, షట్టర్ బాషా, సీహెచ్ చంటి, ధర్మ, బర్రి కామేశ్వరరావు పాల్గొన్నారు.

శారీరక, మానసిక ఉల్లాసం

రాజమహేంద్రవరం సిటీ: క్రీడలతో శారీరక, మానసిన ఉల్లాసం కలుగుతుందని రాజమహేంద్రి స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ టీకే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. నగరంలో 10 డివిజన్లకు గాను 42వ డివిజన్ మున్సిపల్ కాలనీ మైదానంలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత, విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. సెల్ ఫోన్, టీవీలను ఎక్కువగా చూడడం వల్ల అనే అనర్థాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ 42వ వార్డు ఇన్‌చార్జి నామాని వాసు, పది డివిజన్ల సచివాలయాలకు సంబంధించిన అడ్మిన్లు, వివిధ విభాగాల సెక్రటరీలు, వలంటీర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు పాల్గొన్నారు.

తెలుగు భాషలో అరుదైన ప్రక్రియ అవధానం

సీటీఆర్ఐ: తెలుగు భాషలో అరుదైన ప్రక్రియ అవధానమని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి అన్నారు. స్థానిక ప్రకాశం నగర్ రౌండ్ పార్క్ దగ్గర ధర్మంచర హాలులో సారస్వత మార్గశీర్షం పేరిట నాలుగు రోజుల అష్టావధానాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం ఉదయం విశాఖకు చెందిన శతావధాన కంఠీరవ, అవధాన సుధాకర, క్షేమేంద్ర సారస్వత సరస్వతి డాక్టర్ రాంభట్ల పార్వతీశ్వర శర్మ అష్టావధానం అద్భుతంగా సాగింది. అధ్యక్షత వహించిన గంగిరెడ్డి మాట్లాడుతూ పార్వతీశ్వర శర్మ ఇప్పటివరకూ 99 అవధానాలు చేసి ఇక్కడ 100వ అవధానం చేయడం అభినందనీయమన్నారు. ప్రవచన రాజహంస డాక్టర్ ధూళిపాళ మహాదేవమణి ప్రార్థన చేయగా, శతావధాని తాతా సందీప్ శర్మ స్వాగతం పలికారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత సంస్కృతాచార్యులు డాక్టర్ రాయప్రోలు కామేశ్వర శర్మ సంచాలకత్వం వహించి, అవధానాన్ని అలవోకగా ముందుకు నడిపించారు. సమస్య మంగళంపల్లి పాండురంగ విఠల్, దత్తపది కె.భాగ్యశ్రీ, వర్ణన కుమారి ఐ.పద్మావతి, నిషిద్ధాక్షరి డాక్టర్ ప్రభల శ్రీవల్లి, న్యస్తాక్షరి కందుకూరి లక్ష్మీనరసింహశాస్త్రి, ఛందోభాషణం వలివేటి వెంకట సుబ్రహ్మణ్యం, ఆశువు కుమారి ఐ.అరుణ, అప్రస్తుత ప్రసంగం మునగాల వెంకటలక్ష్మి పృచ్ఛకులుగా రక్తికట్టించారు. కార్యక్రమంలో వీఎస్ఎస్ కృష్ణ కుమార్, ప్రయాగ సుబ్రహ్మణ్యం, బూడిద వీర్రాజు పాల్గొన్నారు.



అష్టావధానంలో పాల్గొన్న పార్వతీశ్వర శర్మ తదితరులు

ప్రేమను పంచేందుకే క్రీస్తు రాక

రాజమహేంద్రవరం రూరల్: ప్రేమను పంచేందుకు ప్రభువైన క్రీస్తు పరలోకం నుంచి వచ్చారని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. కొంతమూరు జీసస్ ప్రేయర్ హౌస్ ఫెలోషిప్ చర్చిలో చైర్మన్ కోలమూరు ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంఘ కాపరి పాస్టర్ కె.జోసఫ్ ఎడ్వర్డ్ క్రిస్మస్ సందేశం అందించారు. విశ్రాంత ఆర్‌డీవో కోరాడ సూర్యారావు, పాస్టర్ అంబటి ప్రసాద్ పాల్గొన్నారు.



ఎంపీ భరత్‌రామ్‌ను సత్కరిస్తున్న కోలమూరు ప్రభాకరరావు, పాస్టర్ జోసఫ్


దయ గుణం కలిగి ఉండాలి

ధవళేశ్వరం: ప్రతి ఒక్కరిపై దయ గుణం కలిగి ఉండాలని రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. ధవళేశ్వరం కొత్తపేట 2వ వార్డులో విల్సన్ హోలి యూత్, సచివాలయ కన్వీనర్ తలారి వరప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చందన నాగేశ్వర్ విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాస్టర్ అనిల్ కిరణ్, సంఘ పెద్దలు డేవిడ్ రాజు, జాహు కుమార్, తాటికొండ విష్ణుమూర్తి, సాధనాల చంద్రశేఖర్ (శివ), పట్టపగలు వెంకటలక్ష్మి, పెయ్యల రాజేష్, పేర్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.


ఏసు జననం.. మహా శుభదినం

కడియం: దామిరెడ్డిపల్లిలోని బైబిలు మిషను మహిమ మందిరం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ దేవరపల్లి రత్నరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీహెచ్ దేవసహాయం మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం ఒక మహా శుభదినంగా మనమందరం ఆచరించాలన్నారు. ఆయన చూపిన శాంతి మార్గంలో జీవించాలన్నారు. పాస్టర్ విజయకుమార్ స్టీఫెన్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులు, యూత్, మహిళలకు ఎన్‌టీపీసీ విశ్రాంత డీజీఎం దేవరపల్లి కళ్యాణి ఫ్రాన్సిస్ సమకూర్చిన బహుమతులు అందజేశారు.

వంగవీటి ఆశయాలను కొనసాగిద్దాం



రంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రఘు నరేష్ తదితరులు



ధవళేశ్వరంలో..



కడియంలో రంగా విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న రంగా మిత్రమండలి సభ్యులు

సీటీఆర్ఐ: దివంగత నేత వంగవీటి మోహనరంగా ఆశయాలను కొనసాగిద్దామని రాజమహేంద్రవరం పార్లమెంట్ కాపునాడు అధ్యక్షుడు గుదే రఘు నరేష్ అన్నారు. మోహనరంగా వర్ధంతి సందర్భంగా మంగళవారం దేవీచౌక్‌లోని కాపునాడు రాజమహేంద్రవరం పార్లమెంటు కార్యాలయంలో రంగా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. పేదలకు, కార్మికులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. నరేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడిన నాయకుడు రంగా అని కొనియాడారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు ముమ్మిడి వీరబాబు, ఉపాధ్యక్షుడు మేడిబోయిన సునీల్ కుమార్, కార్యదర్శి ఇంటి దొరబాబు, మహిళా విభాగం కార్యదర్శి గోపిశెట్టి విజయలక్ష్మి, కార్మిక విభాగం నాయకుడు సింహాద్రి నాగభూషణం, యువజన విభాగం ఉపాధ్యక్షుడు కోరుమిల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కడియం: వంగవీటి మోహనరంగా స్ఫూర్తిప్రదాత అని రంగా మిత్రమండలి సభ్యులు అన్నారు. కడియంలో మంగళవారం రంగా వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగా మిత్రమండలి నాయకులు ఆదిమూలం సాయిబాబా, తాడాల విష్ణు చక్రవర్తి, కళ్యాణం సూరిబాబు, తోట ప్రసాద్, సాపిరెడ్డి కామేష్ మాట్లాడుతూ రంగా ఒక ధైర్యం, ఒక సైన్యం, నడిపించే నవ చైతన్యం అని కొనియాడారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొత్తూరి బాల నాగేశ్వరరావు, గణేషుల చక్రి, బొమ్మిరెడ్డి సత్తిబాబు, మండపల్లి త్రిమూర్తులు, అధికారి నరసింహారావు పాల్గొన్నారు.

ధవళేశ్వరం: ధవళేశ్వరం బాలికోన్నత పాఠశాల వద్ద ఉన్న మోహనరంగా విగ్రహం వద్ద రాధా రంగా మిత్రమండలి సభ్యుడు, మాజీ ఉపసర్పంచ్ మెండా సత్తులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీ కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ముద్దాల అను విచ్చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాధనాల చంద్రశేఖర్(శివ), తోరాటి ప్రభాకరరావు, గరగ శ్రీనివాస్, వేగిశెట్టి కోదండ రామారావు, ముత్యాల పోసికుమార్, మెండా రాజేష్, అడపా శ్రీనివాస్, యడ్ల మహేష్, జి.చిన్న, ఎన్. శ్రీను, ఆళ్ల ఆనందరావు, యడ్ల వెంకటేష్, కుప్పాల నాగేంద్ర పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు సర్వం సిద్ధం

- నేడు, రేపు నిర్వహణ
- తరలివచ్చిన పూర్వ విద్యార్థులు

రాజమహేంద్రవరం రూరల్: ఎనిమిది విద్యార్థులు, ఇద్దరు సిస్టర్లతో ప్రారంభమైన సెయింట్ ఆన్స్ స్కూల్.. నేడు సుమారు 3,500 మంది విద్యార్థులు, 110 మంది ఉపాధ్యాయులతో 50 వసంతాలను పూర్తి చేసుకుంది. ఇక్కడ చదివిన అనేక మంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, సాఫ్ట్‌వేర్, వైద్యరంగాలలో స్థిరపడ్డారు. ఈ నేపథ్యంలో బుధ, గురువారాల్లో స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. స్విట్జర్లాండ్‌కు చెందిన సెయింట్ ఆన్స్ సంస్థ వ్యవస్థాపకుడు, సంఘ సంస్కర్త ఫాదర్ విల్హెం మేయర్ పిలుపు మేరకు సంఘసేవా దృక్పథంతో సిస్టర్లందరూ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి, తమ సేవలను అందిస్తున్నారు. అలా విస్తరించిన సంస్థల్లో ఒకటే మన విశాఖపట్టణంలోని సెయింట్ ఆన్స్‌సంస్థ. ఈ సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్నదే మన రాజమహేంద్రవరం బొమ్మూరులోని సెయింట్ ఆన్స్ పాఠశాల.



బొమ్మూరులోని సెయింట్ ఆన్స్ పాఠశాల

ప్రగతి పథంలో..

1970లో ఎనిమిది విద్యార్థులతో స్థానిక ఆల్కాట్‌తోటలోని ఆర్‌సీఎం చర్చి ప్రాంగణంలో ఇద్దరు సిస్టర్లతో ప్రారంభించారు. ఏడాది పూర్తయ్యేసరికి 100 మంది విద్యార్థులు, నలుగురు ఉపాధ్యాయుల స్థాయికి ఎదిగింది. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సిస్టర్ల కృషి ఫలితంగా 1971 డిసెంబర్ 8వ తేదీన బొమ్మూరులోని గురుకులవీధిలోకి మార్చారు. ఆ మరుసటి ఏడాదికే 204 మంది విద్యార్థులు, ఎనిమిది మంది ఉపాధ్యాయులు అయ్యారు. 1978లో న్యూఢిల్లీ ఐసీఎస్ఈ బోర్డు వారి రిజిస్ట్రేషన్‌ను పొంది, ఆనాటి నుంచి నేటి వరకు వందశాతం ఉత్తీర్ణతను సాధించింది. ఆక్స్‌పోర్డు ఆఫ్ రాజమండ్రిగా గుర్తింపు పొందింది. ఇటీవల న్యూఢిల్లీ ఐసీఎస్ఈ బోర్డు నిర్వహించిన సర్వేలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మొదటి ఐదుస్థానాల్లో ఒకటిగా గుర్తింపును పొంది, ఉత్తమ పాఠశాల 'ట్రయల్ బ్రేజర్ అవార్డు'ను పొందింది. ఐసీఎస్ఈ సిలబస్, నామమాత్రపు ఫీజులతోనే పాఠశాలను నడుపుతున్నారు. ఐదుశాతం పేదపిల్లలకు ఉచితంగా విద్యాబోధన, 50 శాతం రాయితీ ఫీజుతో మరికొందరికి వెసులుబాటు కల్పించారు.

ఉన్నతస్థాయిలో నిలిపింది



సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకూ చదువుకున్నాను. 1990–91 బ్యాచ్‌కు చెందిన నేను చెన్నైలో బీటెక్, యూఎస్ఏలో ఎంఎస్ చేశారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉన్నతస్థాయిలో ఉన్నాను. పాఠశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చాను.

– ఆచంట సూర్యమౌళి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, యూఎస్ఏ

ఏర్పాట్లు పూర్తి



సెయింట్ ఆన్స్ పాఠశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పాఠశాల మేనేజ్‌మెంట్, స్టాఫ్అండ్ స్టూడెంట్స్, అలూమ్ని అసోసియేషన్(పూర్వ విద్యార్థుల సంఘం) ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. సెయింటాన్స్ పాఠశాల ద్వారా వేలది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాం.

– సిస్టర్ ఝాన్సీ, ప్రిన్సిపాల్, సెయింట్ ఆన్స్ పాఠశాల, బొమ్మూరు

ఆరోగ్యకర జీవనశైలి కోసమే ఆడుదాం ఆంధ్ర

రాజమహేంద్రవరం రూరల్: యువతలో ఆరోగ్యకర జీవనశైలి కోసమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహిస్తున్నారని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆడుదాం ఆంధ్ర సంబరాలను గ్రామ, వార్డు సచివాలయాల నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా వేదిక వరకూ నిర్వహించి, యువతను అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ క్రీడా టోర్నమెంట్‌లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, బాలికలు క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మిండి నాగేంద్ర, జేసీఎస్ ఇన్‌చార్జులు తాటికొండ విష్ణుమూర్తి, కొప్పినీడి ప్రసాద్ (రాజమౌళి), తాడాల చక్రవర్తి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మహమ్మద్ ఆరిఫ్, డైరెక్టర్ షట్టర్ బాషా, హుకుంపేట సొసైటీ చైర్మన్ బొప్పన సుబ్బారావు, హితకారిణి సమాజం డైరెక్టర్ దేవులపల్లి సరితా రాణి, బిల్డర్ చిన్న, వూటుకూరి శైలజ, అంగాడ సత్యప్రియ, చెల్లాయమ్మ, మత్సేటి శివ, కాపు భాను, పడమట కామరాజు, డీఆర్‌కే శ్రీను, ధర్మవరపు శ్రీను, తలారి వరప్రసాద్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చందన నాగేశ్వర్

నేడు వైఎస్సార్ సీపీ ఆత్మీయ కలయిక

రాజమహేంద్రవరం రూరల్: జాంపేటలోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ సీపీ సిటీ ఆత్మీయ కలయిక నిర్వహిస్తున్నట్లు రుడా చైర్ పర్సన్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఎంపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని పార్టీ నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

కడలి ఆధ్వర్యంలో సత్కారం

ఎంపీ మార్గాని భరత్ రామ్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, అర్బన్, రూరల్ కో ఆర్డినేటర్లు డాక్టర్ గూడూరి శ్రీనివాస్, చందన నాగేశ్వర్‌ను బీసీ సంక్షేమ సంఘం నాయకుడు కడలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. రాబోయే ఎన్నికలలో సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడం ఖాయమని కడలి అన్నారు.



ఎంపీ భరత్ రామ్, రౌతు, గూడూరి, నాగేశ్వర్‌ను భారీగజమాలతో సత్కరిస్తున్న కడలి వెంకటేశ్వరరావు

ఆరోగ్య సంరక్షణలో పీఎంపీలు కీలకం

కంబాలచెరువు: ప్రజల ఆరోగ్య సంరక్షణలో పీఎంపీలు పాత్ర కీలకమని ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ ఆర్.భాస్కర చౌదరి అన్నారు. ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పీఎంపీ 61 వ్యవస్థాపక దినోత్సవం స్థానిక ఆనం రోటరీ హాల్లో జిల్లా అధ్యక్షుడు బళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. డాక్టర్ భాస్కర చౌదరి మాట్లాడుతూ పీఎంపీలు ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజేంద్ర నగర్‌లోని జిల్లా కార్యాలయం వద్ద ఉన్న సంఘ వ్యవస్థాపకుడు ఆర్‌కే భరద్వాజ విగ్రహానికి రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు, జిల్లా నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆనం రోటరీ హాల్లో జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో డెల్టా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఆర్. నితిన్, డాక్టర్ సుమంత్, డాక్టర్ రామ్‌గోపాల్‌తేజ అధునాతన వైద్య విధానాలపై ప్రసంగించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుమళ్ల రాంబాబు, రాష్ట్ర గౌరవ సలహాదారు కోన చిన్నారావు, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి పి.దేవానందం, జిల్లా కోశాధికారి పి.చిన్ని, జిల్లా ఉపాధ్యక్షులు రహమాన్‌ఖాన్, గౌరవ అధ్యక్షులు బుడ్డిగ అప్పారావు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ధవళేశ్వరం: గ్రామంలోని టిడ్కో గృహాలకు చెందిన ఓ వ్యక్తి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ధవళేశ్వరం పోలీసులు తెలిపిన వివరాలు.. సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్న కోరుమిల్లి శివ జనార్దన్ (35) మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవలు పడుతున్నాడు. ఇటీవల భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. సోమవారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చిన శివ జనార్దన్‌ను తల్లి మందలించింది. ఉదయం తలుపు తెరవకపోవడంతో కిటికీలోంచి చూడగా అతడు ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఉన్నాడు. మృతుడి తల్లి అమ్మాజీ ఫిర్యాదు మేరకు సీఐ కె.మంగాదేవి కేసు నమోదు చేశారు.

రేపు మినీ జాబ్ మేళా

ప్రకాశం నగర్: షెల్టన్ హోటల్ సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ పంప్ వెనుక ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టుజిల్లా ఉపాధి అధికారి కె.హరిచంద్ర ప్రసాద్ తెలిపారు. స్పందన స్ఫూర్తి, ఆర్‌కే ఫైనాన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) వంటి కంపెనీలు టెలి కాలర్ (మహిళలు), బ్రాంచ్ మేనేజర్, బీమా అడ్వైజర్, లోన్ ఆఫీసర్, సీనియర్ లోన్ ఆఫీసర్ కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు. మరిన్ని వివరాలకు 82474 37773ను సంప్రదించాలని కోరారు.